ఆంధ్రజ్యోతి

# అమెరికాలో 'న్యాట్స్' తెలుగు సంబరాలు

హైదరాబాద్, మార్చి 12: అమెరికాలో సరికొత్తగా ఆవిర్భవించిన 'ఉత్తర అమెరికా తెలుగు సంఘం' (న్యాట్స్) తొలి సంబరాలకు శ్రీకారం చుట్టింది. ఈ ఏడాది జులై 2 నుంచి 4 వరకు ఫ్లోరిడాలోని ఓర్లాండోలోని ఆరంజ్ కంట్రీ కన్వెన్షన్ సెంటర్‌లో'అమెరికా తెలుగు సంబరాలు' నిర్వహిస్తున్నట్లు న్యాట్స్ ఓ ప్రకటనలో తెలిపింది. 'న్యాట్స్' ఫిబ్రవరి 28న షికాగోలో ఆవిర్భవించింది. ఉత్తర అమెరికాలోని తెలుగువారి అవసరాలు, సమస్యలు గుర్తించి పరిష్కరించడమే తమ ప్రాథమిక లక్ష్యమని ఆ సంస్థ ప్రకటించింది.